స్టీల్ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తే సహించం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - బెలగాం : స్టీల్ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను తొలగించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక మార్కెట్ యార్డులో హమాలీలతో కలసి నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ విశాఖ ఉక్కులో పర్మినెంట్ కార్మికులను తగ్గించాం, సిఐఎస్ఎఫ్ ను బదిలీ చేసాం అంటూ కాంట్రాక్ట్ కార్మికులను కూడా తగ్గించే దానిలో వెనక్కు తగ్గేది లేదని స్టీల్ ప్లాంట్ యాజ మాన్యం తన నిర్ణయాన్ని తెలిపారన్నారు. నాలుగు రోజులుగా బయోమెట్రిక్ లో అక్రమంగా తొలగించిన 248 మందిని ఈనెల 15వ తేదీ లోపు తిరిగి పనిలోకి తీసుకుని వ్రాత పూర్వకంగా తెలియచేయాలని ఉక్కు యాజమాన్యాన్ని రీజినల్ లేబర్ కమిషనర్ ఆదేశించారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమ తొలగింపులకు పాల్పడవద్దని కుమార్ హెచ్చరించారు. నేటికీ మన ఉపాధికి సంబంధించిన ప్రమాదం మన మెడ మీద కత్తిలా వేలాడుతూనే ఉందన్నారు. అన్ని కార్మిక సంఘాలుగా సమ్మె నోటీసు ఇచ్చి ఐక్యంగా పోరాడుతున్న కారణంగా వచ్చిన ఉపశమనం తాత్కాలికం మాత్రమేన్నారు. కార్మిక సంఘాలుగా ఏ ఒక్క కార్మికుడిని తొలగించరాదని ముక్త కంఠంతో చెప్పామన్నారు. ప్రస్తుతం ప్లాంట్లో పని పెరిగింది గానీ దేవుడైన పని తగ్గలేదని పని తగ్గనప్పుడు కార్మికులను ఎలా తొలగిస్తారని యాజమాన్యంను నిలదీయడం జరిగిందన్నారు. గతంలో అక్రమంగా తొలగించిన కార్మికుల అంశం, పనులు నిలిపివేసిన టెండర్లపై ఈ నెల 19న యాజమాన్యంతో చర్చలు ఉంటాయిని తెలిపారు. ఈ చర్చలలో యాజమాన్యం అక్రమంగా తొలగించిన వారిని తీసుకోవడం అలాగే నిలిపివేసిన టెండర్ల పునరుద్దరణపై సానుకూలంగా స్పందించి పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు రాగోలు దుర్గాప్రసాద్, పకీరు, రాము తదితరులు పాల్గొన్నారు.

సమిద స్వచ్ఛత సంస్థ సహకారంతో విద్యార్థులకు స్టేషనరీ, పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యూరు : వెనుకబడిన మారుమూలగిరిజన గ్రామాల్లో చదువు కుంటున్న విద్యార్థుల్లో విద్యపై మక్కువ పెంచే దిశగా అలాగే డ్రాపౌట్ లేకుండా తమ వంతు కృషి చేసేందుకు గాను విద్యార్థులకు మెటరియల్ పంపిణీ చేయడం జరిగిందని సమిద స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డి.వీరభద్రరావు తెలిపారు. కొయ్యూరు మండలంలో మూలపేట, సీతకండి, మర్రిపాలెం కొండసంత పిజి పాలెం చిట్టింపాడు మల్లవరం గ్రామాల్లో అనకాపల్లి జిల్లా ఎలమంచిలికి చెందిన సంఘమిత్ర డెవలప్మెంట్ అసోసియేషన్ సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏడు గిరిజన గ్రామాల్లో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ టేబుల్ బుక్స్ పెన్నులు వేరుశనగ చెక్కిలు బిస్కెట్స్ ప్యాకెట్లు సంతూర్ సబ్బులు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామాల్లో 150 మంది విద్యార్థులకు పైగా ఈ స్టేషనరీని అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు మారుమూల గిరిజన గ్రామాల్లో వ్యాధులకు గురికాకుండా పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అలాగే పౌష్టికాహారం ప్రాముఖ్యత ప్రభుత్వ పాఠశాలలో లభించే పౌష్టికాహారం, అదేవిధంగా ఇంటి వద్దనే లభించే పదార్థాలతో సులభంగా పౌష్టికాహారం తయారు చేసుకుని ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. సమస్త కు చెందిన ఆరోగ్య కార్యకర్తలు పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వేడి చేసిన నీటిని తాగాలని సంస్థ సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సంజీవ్ వాడపల్లి సమస్త ప్రోగ్రాం మేనేజర్ లగుడు వరహాలు బాబు సిబ్బంది సంధ్యారాణి లక్ష్మి అశ్విని కర్రీ నాగేశ్వరరావు ఆదివాసి హక్కుల కార్యకర్త నల్లి కళ్యాణ్ సామాజిక కార్యకర్త నెల్లూరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి అని, సెయిల్‌లో విలీనం చేయాలని, కాంటాక్ట్ కార్మికులను తొలగించోద్దని డిమాండ్ చేస్తూ శుక్ర వారం పార్వతీపురంలో సిఐటియు ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గోర్లి వెంకట రమణ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి జనం ప్రాణ త్యాగం చేశారని కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్ఏలు, ఎంపిలు పదవులుకు రాజీనామా చేశారు అని అన్నారు ఆంధ్ర ప్రజలు త్యాగంతో స్టీల్ ప్లాంట్ వచ్చిందని 2 వేల ఎకరాల భూమి నిర్వాసితులు ఇచ్చారని ఆయన అన్నారు స్టీల్ ప్లాంట్ వలన 2 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవిస్తున్నారని అటువంటి స్టీల్ ప్లాంట్ ను ప్రవేటీకరన చేయడానికి మోడీ చూస్తుంటే చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నారని అన్నారు ప్రవేట్ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి అని, సెయిల్‌లో విలీనం చేయాలి అని, కాంటాక్ట్ కార్మికులను తొలగించోద్దు అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయుకులు రెడ్డి వేణు, సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, సిఐటియు పట్టణ నాయకులు బంకురు సూరిబాబు పాల్గోన్నారు.

కార్మికులకు మద్దతుగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : సాలూరు పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మెకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పార్వతీపురం కమిటీ మద్దతు తెలిపింది. సాలూరు పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులకు రెగ్యులర్ గా జీతాలు సబ్బులు నూనెలు చెప్పులు ఇవ్వకపోవడం అట్టడుగు వర్గాల కార్మికుల పట్ల పాలకవర్గాలు అధికారులు తెలియజేస్తుందన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్వతీపురం మున్సిపాలిటీ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ సింహాచలం నాగవంశం శంకర్రావు మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు గొర్ల వెంకటరమణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే గంగు నాయుడు మాట్లాడారు. జిల్లాలో పురపాలక సంఘాల్లో గాని పంచాయతీల్లో గాని ప్రజలకు మలినాలను తొలగించి శుభ్రతను అందించే కార్మికులకు ఆకలి బాధలు మంత్రులు కలెక్టర్ పిఓ కమిషనర్లు పట్టించుకోకపోవడంతో కార్మికులు సమ్మె చేయాల్సిన పరిస్థితి నెలకొందిని సాలూరులో నేటికీ నాలుగు రోజులుగా సమ్మె చేపడుతున్న అధికారుల్లో చలనం లేదని ఇది కార్మికులను నిర్లక్ష్యానికి గురి చేయడం కాదా అని తెలిపారు. వెంటనే అన్ని రకాల సమస్యలు పరిష్కారం చేయాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా వారికి మద్దతుగా ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్ వేణు, బి సూరిబాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు మామిడి శివ రాజేషు సుజాత గంగయ్య గంగరాజు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

చంద్రబాబు విజనరీ లీడర్

ఆయన మంత్రివర్గంలో పనిచేయడం పూర్వజన్మ సుకృతం : మంత్రి గుమ్మిడి

విశాలాంధ్ర - సాలూరు : చంద్రబాబు విజనరీ ఉన్న నాయకుడని అటువంటి వ్యక్తి నాయకత్వం లో మంత్రిగా పని చేయడం తన అదృష్టమని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆమె మాట్లాడుతూ దూరదృష్టితో భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని దీర్ఘకాల ప్రయోజనాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా శాస్త్ర విజ్ఞాన రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు అగ్రభాగాన నిలిపారన్నారు. నిత్యం పేదల అత్యున్నతకి పాటుపడే నైజం చంద్రబాబుది అన్నారు. బడ్జెట్‌లో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ మూడు లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయడానికి బీసీలకు అదనంగా యాభైవేల రూపాయలు, ఎస్సీ,ఎస్టీ లకు 75,000 పివిటిజిలకు లక్ష రూపాయలు అదనంగా అందజేస్తా మన్నారు. గత ప్రభుత్వం లో ఇచ్చిన ఇళ్లు పూర్తికాలేదని వాటికి అదనపు నిధులు మంజూరు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదన్నారు. ఎలక్ట్రికల్ రంగంలో చంద్రబాబు విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నా రన్నారు. సోలార్ ద్వారా విద్యుత్ ను తయారుచేసుకునేందుకు ప్రోత్సాహకాలను అందించనున్నామన్నారు. అత్యవసర పరిస్థితులలో డ్రోన్‌ల ద్వారా గిరిశిఖర వాసులకు మందులు, ఆహార సరఫరా చేయడం జరిగిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రతీ విద్యార్థికి తల్లికి వందనం పథకం అందజేస్తామన్నారు. మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వకుండా స్పీకర్‌ని ఇవ్వమని అడగటం వైకాపాకు సరికాదన్నారు. తల్లికి చెల్లికి విలువివ్వని జగన్మోహన్ రెడ్డి ఆడవాళ్ల భద్రత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు సాలూరు మండల పట్టణ పార్టీ అధ్యక్షులు ఆము దాల పరమేష్, నిమ్మాది చిట్టి, మక్కువ మండల పార్టీ అధ్యక్షుడు గుళ్ల వేణుగోపాల్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : పార్వతిపురం మన్యం జిల్లా ఎల్విన్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఎల్విన్‌పేట జంక్షన్ వద్ద పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో వాహనదారులు వద్ద సరైన వాహన పత్రాలు పరిశీలించారు. హెల్మెట్ ధరించాలని వాహన దారులు మద్యం మత్తులో వాహ నాలు నడపరాదని వాహనదారులకు అవగాహన కల్పించారు. అలాగే డ్రింక్ అండ్ డ్రైవింగ్ టెస్టులు కూడా చేయడం జరిగింది. ఈ వాహనాలు నడిపే వారికి సరైన పత్రాలు లేని వారికి మరియు ఇంతకుముందు ఏమైనా ఫైన్ లు ఉన్నాయా అని చూసి అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట ఎస్సై, కొత్తగా ట్రైనింగు ఎస్ఐలు, సిబ్బంది తనిఖీలలో పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం బెలగాం చర్చి వీధిలో గల వేదాంత జూనియర్ కాలేజీలో యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు టి. రమేష్ మాట్లాడుతూ విద్యారంగాన్ని నాశనం కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భవిష్యత్తులో చాలా పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉందని, వాటిని మూతపడకుండా పోరాటాల ద్వారానే నిలువుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల హక్కులు కాపాడడం కోసం పోరాటాలే శరణ్యం అని, పోరాటాల ద్వారానే రాజ్యాంగ హక్కులు పొందాలని పిలుపునిచ్చారు.

ఘనంగా ఉమాభీమలింగేశ్వర స్వామి ఆలయ శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని అచ్చయ్యపేట గ్రామంలో శ్రీఉమాభీమ లింగేశ్వర స్వామి ఆలయశిఖర ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. మూడు రోజుల పాటు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీసభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలతో పాటు బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు. నేడు శనివారం నాడు ఆలయ శిఖర, నందీశ్వర, విఘ్నేశ్వర, పార్వతీదేవి, సుబ్రహ్మణ్య, నాగబంధ, నవగ్రహ ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పురోహితులు తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పర్వదినమే 'హోలీ'

విశాలాంధ్ర - చింతపల్లి : హెూలీ అంటే అగ్నితో పునీతమైనదని అర్థం. రాక్షస రాజైన హిరణ్య కసిపునిపై తన కుమారుడైన విష్ణువు సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే రంగుల కేళి పర్వదినమే హెూలీ అని తాజంగి (బీటా లైన్) వాసులు అన్నారు. తాజంగి లో స్థిర నివాసాలు ఏర్పరచుకున్న ఒరిస్సా వాసులు తమ పూర్వీకుల నుంచి సంప్రదాయ బద్ధంగా వచ్చిన ఆచారం ప్రకారం నిర్వహించుకునే పెద్ద పర్వదినమే ఈ హెూలీ పర్వదినం అన్నారు. ప్రహ్లాదుడు తన రాక్షస తండ్రి అయిన హిరణ్యకశిపుని పై సాధించిన విజయానికి గుర్తుగా ఈ పర్వదినాన్ని జరుపుకోవడం తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆనవాయితీ అన్నారు. ఈ విధంగా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పర్వదినాన్ని రంగుల కేళిగా ఆటపాటలు, నృత్యాలు, సంభ్రమాశ్చర్యాలతో ఆనందంగా జరుపు కోవడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో రాధాకృష్ణుల శాశ్వతమైన ప్రేమకు, నరసింహ నారాయణ పాత్ర లో హిరణ్య కశిపున్ని అంతమొందించిన నేపథ్యంలో చెడుపై మంచి గెలిచిందన్న సంతోషంలో అంగరంగ వైభవంగా రంగులు పూసుకుంటూ జరుపుకునే పర్వదినమే హెూలీ అని తాజంగి బీటా లైన్ వాసులు వివరించారు.

19న జరిగే పీసా కమిటీ సమావేశానికి 26 పంచాయతీల అధ్యక్ష కార్యదర్శులు అందరూ హాజరు కావాలి

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : ఈ నెల 19న పాడేరు మండల 26 పంచాయతీల పీసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు సమావేశం జరగనున్నదని ఈ సమావేశానికి పిసా కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు తప్పక హాజరు కావాల్సిందిగా పాడేరు మండల కేంద్ర గుడివాడ పీసా కమిటీ అధ్యక్షులు బోనంగి రమణ కిల్లు రాధాకృష్ణ నాయుడు అన్నారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఈ సమావేశంలో మండలంలో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించడం జరుగుతుందని అలాగే పిసా కమిటీ ఒక్క విధివిధానాలపై చర్చించడం జరుగుతుందని ఈ ఒక్క కమిటీ పనితీరు భవిష్యత్ కార్యాచరణ కోసం చర్చించడం జరుగుతుందని మండల బాడీ ఎన్నిక కూడా ఆ రోజే నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు కావున 26 పంచాయతీలకు చెందిన పిసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా మనవి చేస్తున్నామన్నారు. ఈ సమావేశం ఉదయం పది గంటల నుండి మూడు గంటల వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దన్నేటి పలసి రాము కొట్టగులి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభకు తరలి వెళ్లిన కొయ్యూరు జనసైనికులు

విశాలాంధ్ర - కొయ్యూరు : పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12 ఆవిర్భావ సభకు అరకు పార్లమెంట్ ఇన్చార్జ్, సాంస్కృతిక కమిటీ సభ్యులు డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో జన సైనికులు వీర మహిళలు రెట్టింపైన ఉత్సాహంతో శుక్రవారం తరలి వెళ్లారు. ముందుగా కొయ్యూరు మండలం నుండి బయలుదేరిన జన సైనికుల వాహనాలకు మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సెగ్గే భావన సాయి జయంతి కొబ్బరికాయ కొట్టి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గూడెం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సాగిన బుజ్జిబాబు మాట్లాడుతూ కార్లు బైకులు తోనే కాకుండా వివిధ రూపాల్లో 200 మంది కొయ్యూరు మండలం నుండి జనసైనికులు బయలుదేరామని తెలిపారు. పిఠాపురం సమీపంలో చిత్రాడలో జరుగుతున్న ఆవిర్భావ సభ అనంతరం జనసైనికులు అందరూ క్షేమంగా తమ గృహాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూడెపు శేషుబాబు మండల ఆర్గనైజర్ పేట సుధీర్ బాబు ఎం మాకవరం పంచాయతీ అధ్యక్షుడు పి.పవన్, మండల ఉపాధ్యక్షుడు పొట్టిక రాంప్రసాద్, కూడా నవీన్ పుర్రా రాజేష్, నాగేంద్ర కాకర కుమార్ గంట శివాజీ రాఘవ రాజు బంగారు బాబు కొనిశెట్టి నానాజీ తదితరులు జనసైనికులు పాల్గొన్నారు.

మనోధైర్యంతో పరీక్షకు హాజరు కావాలి : పది విద్యార్థులకు సీఐ హితబోధన

విశాలాంధ్ర - దంబ్రిగూడ : ఈ నెల 17 నుండి జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజ రయ్యే విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు మనోధర్యంతో హాజరు కావాలని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) ఎల్.హిమగిరి హిత బోధించారు. మండల కేంద్రంలో గల పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఇక్కడి బాలుర హైస్కూల్ ఏ సెంటర్, బాలికల ఆశ్రమ పాఠశాల బీ సెంటర్ లు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవిధంగా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్న దానిపై పరిశీలించడం, సంబంధిత సిబ్బందితో అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. రెండు పరీక్షా కేంద్రాల్లో కూడా ప్రహరీ గోడల సౌకర్యం ఉన్నాయన్నారు. అనంతరం బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలతో కాసేపు ముచ్చటించారు. పది పరీక్షల హాజరుకానున్న విద్యార్థినిలందరికీ శుభాకాంక్షలు సీఐ తెలిపారు. పరీక్ష సమయానికి కచ్చితంగా విద్యార్థులు పరీక్ష కేంద్రంకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఏ టువంటి ఒడిదుడుకులకు తావివ్వకుండా మనోధర్యంతో పరీక్షకు హాజరై చక్కటి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాల ఉపాధ్యాయులకు కన్న తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సిఐ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ తల్లి పండగ తేదీలు నిర్ణయించుట కొరకు సమావేశం

విశాలాంధ్ర - హుకుంపేట : ఈ నెల 16 తేదీన ఆదివారం సాయంత్రం 5 గంటల సమయానికి శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద, మోదకొండమ్మ తల్లి పండగ తేదీలు నిర్ణయించుట కొరకు మరియు ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయుట కొరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హుకుంపేట పంచాయతీలో ఉన్న ఎంపిటిసి, ఉప సర్పంచ్ ,వార్డు మెంబరు. ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘ నాయకులు, ఉద్యోగస్తులు, గ్రామ స్తులు,వర్తక సంఘం నాయకు లు, గ్రామ పెద్దలు, యువత, మీడి యా మిత్రులు అందరు ఈ సమావే శాని కి హాజరు కాగలరని ఆమె కోరరు.

ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు

వైసీపీ జిల్లా కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు

విశాలాంధ్ర - కొయ్యూరు : పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం చింతపల్లి వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు మోడీ రవికి తగదని అల్లూరి జిల్లా వైసీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి సమ్మర్ల సూరిబాబు హితవు పలికారు. శుక్రవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో సూరిబాబు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రాజు కు వైసిపి పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించే సమయంలో కూడా వ్యతిరేకించే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా ఉన్నప్పుడు ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి చెప్పావా! చెప్పకపోయినా నీ వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కృషి చేస్తున్నారన్నారు. ఎవరైనా వచ్చి తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేదని తెలిపిన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించి ఆ సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేసే మనస్తత్వం ఎమ్మెల్యే విశ్వేశ్వర రాదని అది గుర్తుపెట్టుకోవాలని సూచించారు ఎవరో చెప్పిన మాటలు విని మీడియా ముందు ప్రసంగాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఏ కార్యక్రమం అయినా ఐదు మండలాల్లో ఉన్న వైసీపీ కార్యకర్తలకు అందరికీ వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు అలాగే పార్టీ కార్యాలయానికి వచ్చిన కార్యకర్తలను అందర్నీ పలకరిస్తూ వాళ్ల మంచి చెడులు చూస్తూ పంపిస్తున్నటువంటి నాయకులు విశ్వేశ్వర రాజుని ఆయన అన్నారు అనవసర రాద్ధాంతం చేయకుండా గతంలో ఉన్న ఎమ్మెల్యేలకి విశ్వేశ్వర రాజుకి తేడా గమనించాలని ఆయన సూచించారు.

ఘనంగా హోలీ పండుగ

విశాలాంధ్ర - దుబ్రిగూడ : మండలంలోని హెూలీ పండుగను యువతి యువకులు చిన్నారులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని చిన్నారులు యువత రంగు నీళ్లు ఒకరు పూసుకుంటూ పండుగను సరదాగా జరుపుకున్నారు. చాపురాయి జల విహారిలో స్థానిక యువత హెూలీ పండుగను ఘనంగా జరుపు కున్నారు. అదేవిధంగా మండలంలోని కించు బంద అరకు గుంట సీమ ప్రధాన కేంద్రాల్లో కూడా హెూలీ పండుగను గిరిజనులు ఘనంగా సంతోషంగా జరుపుకున్నారు.

పదోతరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి

విశాలాంధ్ర - సీతానగరం : సోమవారం నుండి జరగనున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో శతశాతంఫలితాలు సాధించడంతో పాటు, జిల్లా,మండలంలో అత్యధిక మార్కులు సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూడడ్ల శంకరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు మండలంలోని గాదెలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థుల ఫేర్వెల్ ఫంక్షన్ ను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంకు హెచ్.ఎం శంకరరావు సభాధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ బొన్నాడ అన్నపూర్ణమ్మ తిరుపతి రావు, ఎస్ఎంసి చైర్మన్ ఎం జగన్మోహనరావులు పాల్గొన్నారు. పదవ తరగతిపరీక్షలు రాయనున్న వారికి ముందుగా అల్ ది బెస్ట్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఏర్పాటుచేసిన మైస్కూల్- మైప్రైడ్ కార్యక్రమంలో గాదెలవలస ఉన్నతపాఠశాలకు మంచిపేరును తేవాలని వారంతా కోరారు. అంటే శత శాతం ఫలితాలు సాధన, జిల్లాలో మంచి మార్కులు సాధించాలన్నారు. మండలంలో తమ పాఠశాలకు ఒకప్రత్యేకత ఉందని, దానిని నిల బెట్టాలని వారంతా సందేశాల ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ టీచర్లు జి జగదీశ్వరరావు (సోషల్), భోగి రామకృష్ణ (సోషల్), పి.రామకృష్ణ (ఫిజికల్ సైన్స్), వి అమ్మాజీ (ఇంగ్లీష్), టివేణుగోపాలనాయుడు (ఇంగ్లీషు), జి శ్రీనివాసరావు (ఫిజికల్ సైన్స్), ఎస్వీ రమణమూర్తి (బయలాజికల్ సైన్స్), ఎస్ ప్రవీణ (మ్యాథ్స్), కిషోర్ (మ్యాథ్స్), జి.గవరన్నదొర (హిందీ), జి.అప్పారావు (ఫిజికల్ సైన్స్), వి.శశిభూషణరావు (తెలుగు), కె. బ్రహ్మానందం(తెలుగు), ఎం రమేష్ (పిఈటి), ఎన్ వేణుగోపాలరావు (సోషల్), వైచంద్రకళ, ఆర్ హేమజా, బి.రవి, రాము తదితరులు మాట్లాడి మంచిమార్కులు సాధించాలని కోరారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఆటపాటలతో దుమ్ము రేపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

గిరిగ్రామంలో తాగు నీటి ఎద్దడి నివారించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : గిరి గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం పార్టీ మండల నాయకులు పాంగి. సురేష్ కుమార్ ,పాంగి. సత్యనారాయణ చెప్పారు.జోడిగుడ బోర్ వెల్ శుక్రవారం వారు పరిశీలించిన మాట్లాడారు. దుంబ్రిగుడ మండలంలోని అనేక గ్రామాల్లో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రావిటీ పథకాలు, బోర్ వెల్ మరమ్మత్తుకు గురైందని చెప్పారు. వేసవి కాలం సమీపిస్తున్న మండల అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు త్రాగు నీరు అందక అల్లాడుతున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు ఇటీవల కాలంలో గిరిజన గ్రామాల్లో పర్యటన చేసి నీటి కష్టాలు లేకుండా నివారిస్తామనీ చెప్పిన ఆచరణలో కనబడకపోవడం దారుణమన్నారు.బోర్ వెల్ మరమ్మత్తుకు మండల పరిషత్ నిధులు ఉన్నప్పటికీ మండల అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని చెప్పారు. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా వేసిన బోర్లు మూలన వద్దాయని చెప్పారు.ఈ విషయంపై మండల అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని గ్రామంలో నీటి కష్టాలు తీర్చాలని చెప్పారు. లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్స్ పాంగి. గోపాల్, కొర్రా. భీమన్న పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర - ఎటపాక : విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం అయినా ఎటపాక మండలం సీతపురం లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రాకారం సీతాపురం గ్రామానికీ చెందిన కాటూరి నరసమ్మ కుటుంబీకులు హెూలీ పండుగ సందర్భంగా మండలం లోని వెంకట రెడ్డి పేట దేవస్థానికి వెళ్ళారు. సుమారు మధ్యాహ్నం సమయంలో విద్యుత్ సర్క్యూట్ తో ప్రమాదవు శాస్తు పూరీల్లు దగ్ధం అయ్యి మంటలు చెలగరేగడంతో చుట్టూ పక్కల వారు ఆరిపే ప్రయత్నం చేసినా ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు అన్ని అరిపారు. ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు రెవెన్యు అధికారులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంలో సభ్యులుగా చేరాలి

బుడితి అప్పలనాయుడు పిలుపు

విశాలాంధ్ర - పాలకొండ : రైతు సమస్యల మీద నిరంతరము పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సభ్యులుగా చేరాలని కోరుతూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు రైతులకు విజ్ఞాప్తి చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం కొండాపురం గ్రామంలో సంఘం సభ్యత్వం క్యాంపెయిన్ శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ వివిధ రైతు సమస్యల పరిష్కారమునకై రాజకీయాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పనిచేస్తుందని అటువంటి సంఘంలో సభ్యులుగా చేరాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాలో తక్కువ కాలంలోనే జిల్లాలో ఉన్న అనేక సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల ప్రాతిపదిక మీద ఉద్యమాలు నడుపుతూ రైతులకు అండగా సంఘం పనిచేస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు సాధనకు రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాల్సి ఉందని ఇలాంటి సమస్యల పరిష్కారం కోరుతూ పనిచేసేది ఒక రైతు సంఘం మాత్రమే అని ఆయన గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో ధాన్యం రైతుల సమస్యపై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టి రైతు సమస్యలను తీసుకు పోవడం తోపాటు జిల్లాలో విరివిగా పత్తి పంట సాగవుతున్న నేపథ్యంలో భామిని మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటం తో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వంటి అంశాలతో ఈరోజు భామిని మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర సంఘం పోషించిందని ఆయన తెలిపారు. రైతు సమస్యలపై పనిచేస్తున్న సంఘంలో సంవత్సరానికి ?10 రూపాయల సభ్యత్వ రుసుమును చెల్లించి సంఘం సభ్యులుగా చేరాలని అవకాశం ఉన్నవారు నిధిని కూడా సమకూర్చాలని ఆయన పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు దాటి వ్యవసాయం చేస్తున్న ప్రతి ఒక్కరూ సంఘంలో చేరొచ్చని ఆయన తెలిపారు. సభ్యత్వ క్యాంపెయిన్ లో కిమిడి రామ్మూర్తి నాయుడు కౌలు రైతు సంఘం (జిల్లాఅధ్యక్షులు), మజ్జి సన్యాసినాయుడు, పారి నాయుడు, కల్లేపల్లి దాలి నాయుడు పాల్గొన్నారు.

గిరిజన యువకుని ఉసురు తీసిన ఈత సరదా

పంట పొలాల మధ్య నిరుపయోగ బావిలో పడి గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థి మృతి

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వసతి గృహ నిర్వాకుడు నిర్లక్ష్యమే విద్యార్థి మృతికి కారణమని విద్యార్థి తల్లి ఆరోపణ

విశాలాంధ్ర - చింతపల్లి : హోలీ పండగ రోజు రంగులు చల్లుకుంటూ సరదాగా ఉండవలసిన సమయంలో చింతపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల-2 లో ఆరవ తరగతి చదువుతున్న పాంగి యోసేపు (12) చిలకల మామిడి గ్రామ సమీప పంట పొలాల వద్ద ఉన్న నిరుపయోగ బావిలో స్నానానికి దిగి పూడికలో కూరుకుపోయి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. కుమారుడు మృతి విషయం తెలుసుకున్న తల్లి పాంగి రామి కుటుంబ సభ్యులు, మేడూరు గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం వద్ద ఆందోళన చేపట్టారు. వసతి గృహ నిర్వాహకుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ల నిర్లక్ష్యం కారణంగా తన కుమారుడు మృతి చెందాడని, మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 30 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని, మృతికి కారకులైన వసతి గృహ నిర్వాహకుడు, ప్రధానోపాధ్యాయుడును వెంటనే విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేయాలని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వసతి గృహ నిర్వాహకుడు విద్యార్థులకు సక్రమంగా భోజనం, మెనూ ప్రకారంగా కూరలు పెట్టడం లేదని వారు ఆరోపించారు. పాఠశాలలో నీరు సక్రమంగా లేకపోవడంతో స్నానాలకు విద్యార్థులు ఆరు బయటకు వెళ్లి ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వసతి గృహ నిర్వాహకుడు, ప్రధాన ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సీఐ వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం వద్ద ఆందోళన చేపడుతున్న కుటుంబ సభ్యులకు నచ్చజెప్పడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలం నుంచి గిరిజన సంక్షేమ బాలుర-2 పాఠశాల వరకు మృతదేహం తరలిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల నుంచి మృతదేహాన్ని ఆటోలో చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ కుటుంబ సభ్యులు ససేమిరా అంటూ ఆశ్రమ పాఠశాల వద్ద మృతదేహాన్ని ఉంచి ఆందోళన చేపట్టారు. సంఘటనా స్థలం వద్ద మృతదేహాన్ని స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆశ్రమ పాఠశాల వద్ద మృతదేహాన్ని ఉంచి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడంతో స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. స్థానిక ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పుష్పలతలు మృతదేహాన్ని సందర్శించారు. ఆందోళన చేపట్టిన వారిలో చిక్కుడు అశోక్ కుమార్, పాంగి జీవన్ కుమార్, పాంగి కార్తీక్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, గిరిజన సంఘం, విద్యార్థి సంఘం నాయకులు, మేడూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైకాపాలో బయటపడ్డ వర్గ విభేదాలు

పార్టీ శ్రేణులను విస్మరించడం సరికాదు

నేతల ఒంటెద్దు పోకడలతో పార్టీకి నష్టం

వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి

విశాలాంధ్ర - చింతపల్లి : పాడేరు నియోజకవర్గ వైకాపా లో అంతర్గతంగా ఉన్న వర్గ విభేదాలు బయట పడ్డాయి. ముఖ్య నాయకుల ఒంటెద్దు పోకడల కారణంగా పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు మోరి రవి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైకాపా ఏళ్లుగా పని చేయడం సంతోషకర మన్నారు. ఈ 15 ఏళ్లలో ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొన్నామన్నారు. గడచిన ఐదేళ్ల సుపరిపాలన అందించినప్పటికీ, కూటమి పార్టీల నాయకుల కుయుక్తులు, వెన్నుపోటు దారుల మోసపూరిత హామీలకు రాష్ట్ర ప్రజలు నిలువునా మోసపోయారన్నారు. అయినప్పటికీ మన్యంలోని పాడేరు, అరకు నియోజకవర్గాలలో హ్యాట్రిక్ విజయాలు సొంతం చేసుకోగలిగామన్నారు. ఈ విజయాల వెనక కార్యకర్తల కృషి ఉందన్నారు. కానీ నేడు సొంత పార్టీలోని జిల్లా నాయకత్వం కార్యకర్తలను విస్మరించి ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి పందెంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా శ్రమించి హెట్రిక్ విజయాలు నమోదుకు కృషీ చేసిన పార్టీ శ్రేణులను విస్మరించడం దురదృష్టకరమన్నారు. ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో పార్టీకి సంబంధించి నియోజకవర్గ లేదా జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించక పోవడం ఒంటెద్దు పోకడకు నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ ఇచ్చిన చింతపల్లి, జీ కే వీధి, కొయ్యూరు మండలాలకు శాసనసభ్యులు రావాలంటే ఏ ఇంట్లోనైనా శుభాశుభ కార్యక్రమాలు జరిగితే తప్ప రాలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కార్యకర్తలంతా ఎటువంటి పదవులకు ఆశించకుండా పార్టీ బలోపేతానికి శ్రమిస్తున్నా, పదవులు దక్కించుకున్న వారు మాత్రం కార్యకర్తలను విస్మరిస్తుండడం ఆవేదన కలిగిస్తుందన్నారు. అభ్యర్థిత్వం ఖరారైన సందర్భంలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఏ క్షణంలో ఫోన్ చేసినా స్పందించి మీ ముందు వాలిపోతానని హామీలు ఇచ్చిన ఆయన నేడు కార్యకర్తలను పట్టించుకోక పోవడం ఆయనలోని నాయకత్వ లోపానికి నిదర్శన మన్నారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తే రాబోయే రోజుల్లో పార్టీకి మరింత నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదన్నారు. మన్య ప్రాంత ప్రజలు జగన్మోహన్ రెడ్డిని, వైకాపా గుర్తును చూసి మాత్రమే ఓటు వేశారని, అభ్యర్థులను చూసి కాదని గుర్తుంచు కోవాలన్నారు.

అసెంబ్లీ సమావేశాల నుండి విచ్చేసి వినతలను స్వీకరించిన ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం : శాసనసభ సమావేశాలకు మూడు రోజులు సెలవు దినాలు కావడంతో శుక్రవారం ఉదయం నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తన క్యాంప్ ఆఫీసు వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణమే సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి ఆసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలతో పాటు వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి చొరవ చూపారు. శాసనసభలో ప్రతీరోజు ప్రశ్నోత్తరాల సమయంలో పలుసమస్యలను ప్రస్తావిస్తున్న ఎమ్మెల్యే విజయ్ చంద్రను నియోజకవర్గ నాయకులు కలిసి అభినందించారు.

ఘనంగా శ్రీ లక్ష్మి సరస్వతి సహిత వరద గణపతి, పూర్ణ కలత ప్రతిష్ట

విశాలాంధ్ర - మక్కువ : మక్కువ మండలం లోని చెముడు గ్రామంలో కొత్తగా నిర్మించబడిన, శ్రీ లక్ష్మి సరస్వతి సహిత వరద గణపతి, పూర్ణ కలత ప్రతిష్ట కార్యక్రమమును శుక్రవారం నాడు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో, గ్రామంలో మహిళలు ఉదయం, గుడి వద్ద, యాగశాల ప్రవేశం, వాస్తు నవగ్రహ యోగిని క్షేత్ర పాలక, సర్వతో పాత్ర మండపం, అవహోసనం దంపతులతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అనంతరం పెద్ద ఎత్తున పూజలు నిర్వ హిస్తూ గ్రామంలో మేల తాళాలతో మహిళలు కొలటాల మధ్య పురవీధుల్లో వినాయక విగ్రహాన్ని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, జలధివాసము, మండల మండప వాహన, సోడా సోపా చార పూజలు నిర్వహించడం జరిగినది, గ్రామంలో వినాయక ప్రతిష్టను స్థిర వారం నాడు, పూజలు, సర్వదేవత హెూమములు, నిర్వహించబడును అదేవిధంగా ఆదివారం నాడు భక్తులకు, దేవత మూర్తులను శుభ్రపరచుట, అదేవిధంగా దేవత మూర్తుల ప్రతిష్ట కార్యక్రమము భక్తులు దర్శనం జరుపబడునని కమిటీ సభ్యులు తెలిపారు అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించబడునని, కావున భక్తులు అందరూ ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు స్పందించాలి

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం కర్షక మహర్షి ఆసుపత్రి సమీపంలో గల ప్రభుత్వ స్థలంలో "చదును" పనులు చేస్తూ ఆక్రమణకు యత్నాలు?.. చేస్తున్నారని సామాజిక చైతన్య వేదిక నాయకులు పాలక రంజిత్ కుమార్ అనుమానం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఒక వ్యక్తి ఇదే స్థలం ఆక్రమణకు యత్నిస్తే రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసారని ఇప్పుడు ఆ హెచ్చరిక బోర్డు ఉన్నా "చదును " పనులు చేస్తున్నారని దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించాలని, ప్రభుత్వ స్థలం రక్షించి ఆ స్థలంలో ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయం కట్టాలని సామజిక చైతన్య వేదిక తరుపున కోరుతున్నామన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తామని రంజిత్ కుమార్ తెలిపారు.

కూటమి సాక్షిగా పాడేరు నియోజకవర్గంలో కుమ్ములాట..ఎవరికి వారే యమునా తీరే

- ఎవరి కార్యక్రమాలు వారే.. అధిష్టానం దగ్గర ఒకరిపై ఒకరు ఫిర్యాదులు

- అయోమయంలో కూటమి కార్యకర్తలు..

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి జనసేన మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి 164 సీట్లతో విజయ కేతనం తో రాష్ట్రంలో అధికారం చేపట్టింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించాలని కూటమి ప్రభుత్వం క్రింద స్థాయి నాయకులకు ఆదేశాలు జారీ చేస్తే ఆదేశాల మేరకు మిగతా జిల్లాలో, నియోజకవర్గల్లో అదే ఉత్సాహంతో ముందుకు సాగుతుంటే పాడేరు నియోజకవర్గంలో మాత్రం కూటమి సాక్షిగా కుమ్ములాట సాగుతుందనీ అనడంలో సందేహమే లేదని చెప్పకతప్పదు....

ఇక్కడి నాయకులు కలిసికట్టుగా ప్రభుత్వమందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో, ప్రచారం చేయడంలో పూర్తిగా విఫల మవుతున్నారని చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే నియోజకవర్గంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన, నాయకులు కలిసి కట్టుగా నియోజకవర్గంలో ఎక్కడ కూడా ప్రభుత్వ కార్యక్రమాలకు వెళ్లిన పరిస్థితి కనిపించిన దాఖలాలు ఇప్పటివరకు లేవని చెప్పవచ్చు. ప్రజలు కూడా వీళ్ళ పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే బిజెపి, జనసేన నాయకుల విషయంలో తెదేపా నాయకులు కలుపుకొని వెళ్లడం లేదని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. పాడేరు నియోజకవర్గంలో గిడ్డి ఈశ్వరి నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న ప్పటికి ఇదే నియోజక వర్గం నుంచి కిల్లు. వెంకట రమేష్ నాయుడు పర్యటక శాఖ సభ్యునిగా, కూడా కృష్ణారావు బిజెపి నుంచి ట్రైకర్ డైరెక్టర్ గా, కిడారి. శ్రావణ్ కుమార్ గిరిజన సహకార సంస్థ చైర్మన్ గా ఉన్నా విషయం అందరికీ తెలిసిందే...! విల్లా మధ్యలో సమన్వయం లోపం బలంగా కనిపిస్తున్నాయి,.ఎవరి కార్యక్రమాలు వారు చేస్తూ నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలనుఅయ్యోమాయంలో పడేసిన పరిస్థితి ప్రస్తుతం ఏర్పడిందని చెప్పక తప్పదు.దీంతో నియోజకవర్గంలో ఉన్న సమస్యలు ఆయా కార్యకర్తలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తలలు పటుకుంటున్నారు. మొదటి నుండే ఈ నియోజకవర్గంలో సీనియర్నాయకులైనటువంటి మత్స్యరాసా మణికుమారి కొట్టగుల్లి సుబ్బారావు, ఎంవివి ప్రసాద్‌లు మొదటి నుండే ఎవరికివారు ఎవరి స్టైల్‌లో వారు కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్నారు. సమన్వయ లోపం కరణగానే కూటమి అభ్యర్థి ఎన్నికలో ఓటమికి కారకులయ్యారనే విమర్శలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నపటికీ ఇప్పటికీ అదే దోరణి కొనసాగడం దరిద్రమనే చెప్పవచ్చు అంటూ కూటమి తమ్ములు చెప్పుకోవడం లేటెస్ట్ ట్రెండ్. పాడేరునియోజక వర్గంలో కూటమి పార్టీ కార్యకర్తల సమస్యలు తీర్చే నాధులు కరువాయాలని బహిరంగనే నేడు మాట్లాడుకుంటున్న పరిస్థితి. ప్రజా సమస్యలు గాలికి వదిలి సొంత స్వలాభ్యాల కోసం రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలే పబ్లిక్ గా మాట్లాడుకోవడం కొసమెరుపు. మరో విశేషం ఏమిటంటే నాయకుల దగ్గరికి కార్యకర్తలు ఏదైనా పనిపై వెళ్తే నువ్వు అతనితో తిరుగుతున్నావు కదా నాతో నీకేం పని అని నాయకులు చెప్పిన సందర్భాలు లేకపోలేదనీ కార్యకర్తలు పబ్లిక్ గా చెప్పుకొంటున్నారు. ఇప్పటికైనా గ్రూపు రాజకీయాలపై అధిష్టానం సమలోచన చేసి పాడేరు నియోజకవర్గంలో ఒక గాడిలో పెట్టి నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా, కూటమి ప్రభుత్వం చేపటుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు ముందుకు సాగేవిధంగా చర్యలు చేపట్టాలని కూటమి పార్టీ కార్యకర్తలు అంటున్నారు. ఆ విధంగా అధిష్టానం చర్యలు తీసుకుంటారో... లేక పాడేరు నియోజకవర్గన్ని గాలికి వదిలేస్తారో వేచి చూడాల్సిందే....?!.

వేసవి ఎద్దడిని అదిగమించేలా చర్యలు చేపట్టండి

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ అనంతబాబు

విశాలాంధ్ర - దేవీపట్నం : రానున్న వేసవి ని దృష్టిలో పెట్టుకొని అధికారులు వేసవి ఎద్దడి ఆధిగమించేలా తగు చర్యలు చేపట్టాలని రంపచోడవరం ఎమ్మెల్సీ అనంతబాబు సూచించారు. దేవీపట్నం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారంఎంపిపి కుంజం మురళీ అధ్యక్షతన ఎన్ ఆర్ ఈ జి ఎస్ కార్యాలయం ఇందుకూరు పేట లో జరిగింది. తొలిత ఈ సమావేశానికి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీసా దేవి హాజరు అవుతారని టిడిపి వర్గాలు ప్రచారం చేశారు. అంతకు ముందు ఎంపిపి కుంజం మురళీ ఎమ్మెల్సీ అనంత బాబు హాజరు అవుతారని ప్రకటించారు. చివరకు ఎమ్మెల్సీ అనంత బాబు హాజరయ్యారు. సమావేశం వేదిక వైసీపీ పార్టీ నాయకులతో నిండి పోయింది. సెలవు రోజు కావడంతో అనుకున్న స్థాయిలో హాజరు కాకపోవటం మమ అన్పించారు. ఈ సమావేశంలో కొన్ని సమస్యలను చర్చించారు. వాటిని త్వరిత గతిన పరిష్కరించి మళ్లీ మండల పరిషత్ సమావేశంలో ఈలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని అనంత బాబు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళి జడ్పిటిసి సత్యవేణి పెద్దబ్బులు, వైస్ ఎంపీపీ గారపాటి మురళి వైఎస్ఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కందులు బాబ్జి, మాజీ గండి పోసమ్మ చైర్మన్ కట్ట సత్తిబాబు, గొర్ల గోపి నందూరి సీతారాం సర్పంచులు కోసు లక్ష్మన్ బుల్లబ్బా రెడ్డి, సర్పంచ్ కారం కృష్ణ బాబు, తోకల నాగరత్నం నరసమ్మ, శ్రీను, ఎంపిటిసి కోస బాపనమ్మ, సర్పంచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేటి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నేడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలో తలపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర డే ప్రతి నెల 3వ శనివారం పార్వతీపురం పట్టణము యందు జరుగునని ఈనెల 15వ తేదీ శనివారం నాడు ఉదయం ప్లాస్టిక్ రహిత పార్వతీ పురంగా మార్పు చేయుటకు, రాయఘడ రోడ్డు చివర కంపోస్టు యార్డు ఎదురుగా ఉన్న చెరువును శుభ్రం చేయటకు పార్వతీపురం పట్టణప్రజలకు అవగాహన కల్పించుటకుగాను స్వచ్ఛాంధ్ర - స్వర్ణా oధ్ర స్పెషల్ ఆఫీసరు భరత్ నారాయణ గుప్తా పార్వతీపురం పట్టణానికి వస్తున్న సందర్భంగా గుడ్డ సంచులను పంపిణీ చేయు కార్యక్రమం ఉదయం గం. 09.30 ని.లకు పాత బస్టాండు జంక్షన్ మున్సి పల్ మార్కెట్ సెంటర్ నందు ఏర్పాటు చేయుట జరిగినదన్నారు. సదరు కార్యక్రమములో కలెక్టరు, శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ బోను.గౌరీశ్వరి పాల్గొనడం జరుగు తుందన్నారు. కావున వైస్-చైర్పర్సనులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పురపాలక సంఘ అధికారులు, ఇన్ డోర్ అవుట్ డోర్ సిబ్బంది అందరు, 15 డబ్ల్యూఎస్ఈఎస్ సిబ్బంది, శానిటరీ మేస్త్రీలు అందరు, మెప్మా సిబ్బంది సిఎంఎం, సిఓలు, ఆర్పీలు, ఎస్హెచ్జి టిఎల్ఎఫ్ సభ్యులు, అంగ న్వాడీ టీచర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు, కిరాణా మర్చంట్స్ వార్లు, చికెన్, మటన్, చేపలు, చిరు వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు వారు సదరు కార్యక్రమమునకు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం

విశాలాంధ్ర - ఎటపాక : అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం వైభవంగా జరిగింది. తూర్పుగోదావరి జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డి పేట,గుండాల కాలనీ గ్రామాల్లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో శుక్రవారం అంగరంగ వైభవంగా అలివేలు మంగ,పద్మ సమేత శ్రీ వెంకటేశ్వర కల్యాణ మహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.శ్రీనివాసుని కల్యాణాన్ని కనులారా చూసి భక్తులు పరవశించి పోయారు.ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆలయం నుంచి, అలివేలు మంగ, పద్మ సమేత వెంకటేశ్వర స్వామి వారిని పల్లకిలో ప్రత్యేకంగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు.రక్షణ కంకణం, యావోనిత దారం,చేసి బెల్లం,పెరుగు,తేనె కలిపిన నైవేద్యంతో మధుపర్కం కార్యక్రమం నిర్వహించారు.కల్యాణంలో ముఖ్య ఘటమైన అలివేలు మంగ,పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి జీలకర్ర,బెల్లం పెట్టి అనంతరం మాంగళ్య ధారణజరిపించారు. నూతన వధువువరులకు భక్తులు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కల్యాణ వేడుకను గొట్టు పుళ్ళ రాజా గోపాల్ చార్యులు, చక్ర వర్తుల రఘునాథ చార్యులు, భారద్వాజ చార్యులు ఆలయ కమిటీ నిర్వహణ, ఈవో దేవస్థానం ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, రఘు పొంగువ చార్యులు, గొట్టు పుల్ల రాజ్ గోపాల్ చార్యులు, పొడిచేతి అభిరామ చార్యులు, వరుణ్ చార్యులు నిర్వహించారు.భక్తుల కొరకు వెంకటరెడ్డి పేట వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద భద్రాచలం కూరగాయల మార్కెట్,వెంకటేశ్వర రైస్ మిల్ యాజమాన్యం వెంకన్న, అద్దంకి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వెంకట రెడ్డిపేటలో, గుండాల కాలనీ ఆలయం వద్ద ఏసుపాక వెంకటేశ్వర్లు, ఏసుపాక రాంబాబు మరియు కుటుంబ సభ్యులు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కల్యాణ మహెూత్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.వెంకటేశ్వర స్వామి ఆలయాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండాఎటపాక సీఐ కన్నప్ప రాజు, ఎస్సై అప్పల రాజు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబు, మాదిరెడ్డి క్రిష్ణ బాబు, మాదిరెడ్డి మధు, మాదిరెడ్డి శ్రీనివాస్, సురేంద్ర బ్రదర్స్,ఇర్ప అజయ్, బొగ్గు వెంకటేష్, పాయం, జోగయ్య, ఇర్ప సత్యం, సరియం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండ్లి కుమారుడైన రామయ్య...పెరుమాళ్ళు వసంతోత్సవం

విశాలాంధ్ర -వి.ఆర్.పురం : అల్లూరి సీతా రామరాజు జిల్లా రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో గుట్టపై వెలసియున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ వసంతోత్సవాణ్ణి పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ ఆధ్వర్యంలో శుక్రవారం పురోహితులు పురుషోత్తమ అన్నమాచార్యులు చేతుల మీదుగా పెరుమాళ్ళ వసంతోత్సవమును కన్నుల పండుగగా నిర్వహించారు, అన్నమాచార్యులు వసంతోత్సవము గురించి వచ్చిన భక్తులకు ప్రధాన ఆచార్యులు వివరిస్తూ వసంత ఋతువు మాఘ పౌర్ణమి రోజున ఆరు రుతువులను వర్ణించబడుతూ శ్రీరాముడు, పెళ్లికొడుకు, సీతమ్మ పెళ్లి కూతురు చేస్తూ నాలుగు వేదాలని నాలుగు గొలుసులుగా వర్ణిస్తూ పురాణాలను తలపించేటట్లుగా శ్రీ సీతరామచంద్ర స్వామి వారికి అభిషేకాలు చేసి పెళ్ళికొడుకుగా అలంకరించి గొలుసుల ఉయ్యాలలో ఉంచి స్వామివారికి లాలి, జోల పాటలు పాడి భక్తిశ్రద్ధలతో వారికి సేవ చేస్తూ మహెూత్సవము జరుపుతారు ఈ మహెూత్సవమునే శ్రీరాముని కళ్యాణానికి నాందిగాపలుకుతారు ఇప్పటినుంచి స్వామివారి కళ్యాణానికి కావలసిన ఏర్పాట్లను తలంబ్రాలను తయారు చేసుకుని ముక్కోటి దేవతలకు తెలిసే విధంగా స్వామి వారు పిలుపునిస్తారు అని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపిస్తామని వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తామని శబరి గోదావరి నది ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు బోట్లను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, యావన్మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయం 2.0 పై మండలంలోని పలు గ్రామాలలో విస్తృతప్రచారం

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని పలు గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దరమే ప్రధాన లక్ష్యంగా నవోదయం 2.0 పై ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చినబుడ్డిడి అర్నాడ గడసింగుపురంలకు గజపతినగరం ఎస్ఐ పి. నరేంద్ర, శిఖబడి కుందర తిరువాడ పెద్ద తుంబలి గ్రామాలకు బొబ్బిలి ఎస్ఐ ఎస్. శ్రావణ్ కుమార్ లను అడాప్షన్ అధికారులుగా నియమించారు. వీరి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయా గ్రామాలలో నాటుసారా వలన జరిగే అనర్థాలు, వాటి వలన వచ్చే నష్టాలు తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. నాటు సారా నిర్మూలన కొరకు గ్రామస్తులు గ్రామ పెద్దలు, సహాయ సహకారాలు అందించాలని ఆయా గ్రామాల ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జియ్యమ్మ వలస పోలీస్ స్టేషన్ సిబ్బంది, కురుపాం ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ వై. కొండలరావు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
శనివారం 15, మార్చి 2025

నేడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లా వ్యాప్తంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమం పై సంబంధ అధికారులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం టెలికాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సుందర పార్వతిపురం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం స్వచ్ఛతతో ఫరిఢవిల్లాలని అన్నారు. శనివారం నిర్వహించే కార్యక్రమంకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. తడి చెత్త, పొడి చెత్త, అపాయకర సామాగ్రిపై ప్రజలకు తగిన అవగాహన కల్పించి వాటిని వేరువేరుగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సేకరించిన చెత్తను, చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ శనివారం "ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నిషేధం" నినాదంతో చేపడుతున్నామని కావున ప్లాస్టిక్ వినియోగం లేకుండా ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించాలని చెప్పారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు స్పష్టంగా వివరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామం స్వచ్ఛతతో కుడి ఆరోగ్యానికి కేంద్రాలుగా మారాలని ఆయన చెప్పారు. జిల్లాలో 451 గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలోనూ మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు సైతం శుభ్రత పాటించాలని, మరుగుదొడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన చెప్పారు. పార్వతీపురం జిల్లాను స్వచ్ఛ సుందర పార్వతిపురం జిల్లాగా తీర్చిదిద్దుటకు అన్ని ఏర్పాట్లు చేశామని, గ్రీన్ అంబాసిడర్లను నియమించడం జరిగిందని, వారు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ వల్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నారని అన్నారు. మండల స్థాయిలో పరిశుభ్రత పట్ల ఈవోఆర్డీలదే బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,ఈవో ఆర్డీలు తదితరులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. శనివారం నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాలూరులో పాల్గొంటారని, మిగిలిన ప్రజాప్రతినిధులు వివిధ ప్రాంతాల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వంకు నివేదికను అన్ని శాఖలు పూర్తిచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

మహిళలు/చిన్నారులరక్షణకు శక్తి టీంలు ఏర్పాటు : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు మహిళలకు/చిన్నారులకు రక్షణగా, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాలో శక్తి టీమ్స్ ను నియమించామని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. క్రొత్తగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ తో జిల్లా పోలీసు కార్యాలయంలో మమేకమై, వారు నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేసారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - మహిళలపట్ల ఎటువంటి దాడులు,అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకు గాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, ముఖ్య కూడళ్ళును, రద్దీప్రదేశాలును మఫ్టీలో సందర్శించి, మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారన్నారు. దీనిలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో,పార్వతీపురం, పాలకొండ,సాలూరు లో ఐదుగురు పోలీసు సిబ్బంది చొప్పున 3బృందాలుగా 15మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసామని, ఒక్కొక్క బృందానికి ఏఎస్ఐ నాయకత్వం వహిస్తారన్నారు. ఈబృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ కొరకు ప్రత్యేకంగా కేటాయించిన ఫోర్ వీలర్స్ను పెట్రోలింగ్ వాహనాలను వినియోగిస్తున్నామన్నారు. ఆపద/అత్యవసర సమయంలో శక్తి యాప్కు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు సంఘటన స్థలంకు వెళ్ళే వారు తమతోపాటు ట్యాబ్లను కూడా వెంట తీసుకొని వెళ్ళాలని, కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని శక్తి టీమ్స్ ను ఆదేశించారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి, వారి మొబైల్స్ లో యాప్ను నిక్షిప్తం చేయడం, రిజిస్ట్రేషను చేయాలన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించాలన్నారు. ఈ బృందాల పని తీరును జిల్లాలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై పర్యవేక్షిస్తారని, అంతేకాకుండా, శక్తి టీమ్ పని తీరును రాష్ట్ర డిజిపి కార్యాలయం కూడా పర్యవేక్షిస్తుందని, వారి ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని జిల్లా ఎస్పీ శక్తి టీమ్స్ కు దిశా నిర్దేశం చేసారు.ఈకార్యక్రమంలో పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్ ,శక్తి టీమ్స్ సభ్యులు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా దీనికి సంబంధించి జిల్లాకు వచ్చిన వాహనాలను పచ్చ జెండా ఊపి జిల్లా ఎస్పీ ప్రారంభించారు.

నాటుసారా నివారణకు నవోదయ 2. 0 కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం : నాటుసారా నివారణ కోసం ప్రభుత్వం కొత్తగా నవోదయ 2.0 కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో దీనిద్వారా సర్కిల్ పరిధిలో సీతానగరం, గరుగుపల్లి, బలిజపేట మండలాల్లో ప్రత్యేక దృష్టిసారించి నివారణ కోసం తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ సీఐ డి .పద్మావతి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాలమేరకు 2.0 కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు, గోడపత్రికలను అందజేస్తున్నట్లు తెలిపారు. నాటుసారా గ్రామాలను ఏ,బి,సి గ్రామాలుగా వర్గీకరించి సదరుగ్రామాలకు దత్తత అధికారులనుకూడా జిల్లా అధికారులు నియమించడం జరిగిందన్నారు.నాటుసారా సంబంధిత పిర్యాదులు కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు ఫోన్ చేయాలన్నారు.గోడ పత్రికలు, కరపత్రాలద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. తమసిబ్బంది కూడా గ్రామాల్లోకివెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. మూడు మండలాల్లో నాటుసారా అమ్మకాలపై దృష్టి సారించడం జరిగిందన్నారు. పూర్తి స్థాయిలో నిషేధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎం.బి షరీఫ్, కె మురళి, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిడగల్లులో మనస్థాపానికి గురై ఒకరు మృతి?

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని నిడగల్లుగ్రామానికిచెందిన ముప్వల కుటుంబానికిచెందిన ఒకరివద్ద నిడగల్లు, చిన్నయ్యవలస,ఇప్పలవలస, పాపమ్మవలస, వెంకటాపురం తదితర గ్రామాలకు చెందినవారితోపాటు ఇతర ప్రాంతాలకు చెందినవారు తలా కొంత మొత్తం దాచుకున్న సుమారు రెండున్నరకోట్ల రూపాయలను అతడు తిరిగి ఇవ్వకపోవడంతో వారంతా లబోదిబోమంటున్నారు. ఇదిగో...అదిగో అని గతమూడునెలలనుండి కాలయాపన చేసిన సదరువ్యక్తి ఇటీవలకాలంలో ఇచ్చింది లేనిది స్పష్టంగా తెలియజేయకపోవడంతో పోలీస్ స్టేషన్ కూడా ఆశ్రయించారు. అక్కడకూడా వారికి న్యాయం జరగకపోవడంతో వారంతా ఆవేదన చెందుతున్నారు. అతనిదగ్గర డబ్బులు దాచుకున్న వారిలో ఎక్కువమంది కూలీలు, మధ్యతరగతి ప్రజలుకావడమే గమనార్హం. నమ్మకమైన వ్యక్తికావడంతోపాటు ప్రతిఏటా తాము దాచిన డబ్బులకు ధర్మవడ్డీసకాలంలో ఇవ్వడంతో తమకు చెందిన బంధువులు, సన్నిహితులకు చెందిన డబ్బులను కూడా సదరువ్యక్తికి అందజేసామన్నారు. తీరా గత ఆరునెలలనుండి వడ్డీడబ్బులు, అవసరానికి డబ్బులను ఇవ్వకపోవడంతో అతనిపై వత్తిడి పెరిగింది. అయినా సదరు వ్యక్తి స్పందించకపోవడంతో వారంతో పోలీస్ స్టేషను ను, గ్రామపెద్దలను ఆశ్రయించిన ఫలితం కనిపించడంలేదు. దీంతో చిన్నచిన్న మొత్తాలు ఇచ్చిన పేదవారంతా వారింటిచుట్టూ, పెద్దల చుట్టూ తిరుగుతున్న ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. ఇదిలాఉండగా ఇదేగ్రామానికి చెందిన ఆవాల తిరుపతిరావు (55) అనే మధ్యతరగతి కుటుంబానికి చెందినవ్యక్తి సదరువ్యక్తికి సుమారు4.5లక్షల రూపాయలనుఇవ్వగా,తిరిగి ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై గురువారం మృతిచెందారని కుటుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపారు. అప్పులిచ్చిన వారిలో ఎక్కువ మంది ఇదేరీతిలో మానసికంగా కృంగి పోతున్నామని చెప్పడం గమనార్హం.

ఏటియం దొంగల ముఠా దొరికారు...

విశాలాంధ్ర - పాలకొండ : ఏటియంలలో డబ్బులు తీయడానికి సహాయం చేసున్నట్లు నటిస్తూ మోసం చేస్తున్న దొంగలముఠా ను పట్టుకున్నట్లు డిఎస్పీ ఎం. రాంబాబు తెలిపారు.శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల తో మాట్లాడారు.వడమ కు చెందిన సవరపు తామస్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ కేసు నమెదు చేసామన్నారు. తన ఎటిఎం కార్డు నుంచి డబ్బులు తీయడానికి ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ ఎటిఎంకు వెళ్ళి, వరుసలో నిలబడి బ్యాలన్స్ చెక్ చేస్తుండగా, అక్కడే లైన్ లో ఉన్న వ్యక్తి తనకు సహాయం చేస్తున్నట్టు నటించి, అతని ఎటిఎం ను ను మార్చి వేసి, అదే కలర్ కల్గిన ఎటిఎం ను ఇచ్చివేసి, కంప్లైంట్ ఎటిఎం ను వుపయోగించి దఫా దఫాలుగా డబ్బులు విత్ డ్రా చేస్తారన్నారు. వీళ్ళు ఇద్దరు వస్తారు,ఎక్కడ ఏటీఎంలు టెక్నికల్ ఇష్యూలు ఉంటాయో వాటిని ఎంచుకొని, ఒకరు ఎటిఎం బయట నిల్చునివుండి,ఇంకొకరు మాత్రం లైన్ లో నిల్చుని.లైన్ లో ఉన్న వాళ్ళకి సహాయం చేస్తున్నట్టు చేస్తూ,ఎటిఎం ట్రాన్సాక్షన్ చేస్తున్నప్పుడు సహాయం చేస్తున్నట్టు నటించి వెనుకనుండి వాళ్ల యొక్క ఎటిఎం పిన్ ను అబ్జర్వ్ చేసి, కార్డు బయటకి వచ్చే సమయం లో, కార్డు మీద డస్ట్ క్లీన్ చేస్తున్నట్టు నటించి, వీళ్ళ దగ్గర అదే తరహాలో ఉన్న వేరే కార్డు (ఫేక్) కార్డును వాళ్ళకి ఇచ్చి, అక్కడి నుండి పరారై, ఆ ఎటిఎం కార్డు ఉపయోగించి అమౌంట్ విన్డాల్ చేస్తూ ఉంటారు. మొత్తం అమౌంట్ కార్డు లో అయిపోయిన తరువాత ఆ కార్డు ను ఇంకొకరికి మారుస్తూ అఫన్స్ ను కొనసాగిస్తారు.4,10,000 నగదు, స్విఫ్ట్ కారు, రెండు సెల్ ఫోన్ లు, 78 ఫేక్ ఎటియం కార్డులు స్వాదినం చేసుకున్నామని తెలిపారు.ఈ కేసు చేదించిన సిఐ మజ్జి చంద్రిమౌళి, ఎస్సై ప్రయెగా మూర్తి, రాజేష్, నారాయణ లను ఆయన అభినందించారు. ఈ విలేకరుల సమావేశం లో సిఐ ,చంద్రమౌళి, ఎస్సై ప్రయెగమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

అపోలో ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో వరల్డ్ కిడ్నీడే ని పురస్కరించుకొని కిడ్నీల పరిరక్షణపై అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సులో సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్. అనిల్ కుమార్ పాత్రో మాట్లాడుతూ ప్రారంభ దశలో కిడ్నీ వ్యాధిని గుర్తిస్తే సత్వర వైద్యం ద్వారా రోగం నుండి బయటపడవచ్చు అన్నారు. హిమోగ్లోబిన్ తయారీతో పాటు శరీరానికి అత్యవసరమైన కాల్షియం, ఫాస్ఫరస్, సోడియం, పొటాషియం వంటి లవణాల సమతుల్యం కిడ్నీ ద్వారా సాధ్యమవుతుంది అన్నారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్. సత్య వంశీధర్ మాట్లాడుతూ క్రియాటినిన్ మూత్ర పరీక్షల ద్వారా కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు అన్నారు. శరీర భాగములలో విరామం లేకుండా 24 గంటలు పని చేసే శరీర అవయవాలలో గుండెతో పాటు కిడ్నీ కూడా ఒకటి అన్నారు. అధిక రక్తపోటు, ఊబకాయం, అధిక ఉప్పు వినియోగం, నొప్పిని తగ్గించే మాత్రలు దీర్ఘకాలం వాడటం వలన మరియు వంశపారంపర్య కారణాల వలన కిడ్నీ వ్యాధి ఎక్కువగా ప్రబలుతుందన్నారు. కనీసం ఏడాదికి ఒక్కసారి అయినా తప్పనిసరిగా కిడ్నీకి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మూత్రంలో రక్తం, ప్రోటీన్లు పోతున్నట్లయితే కిడ్నీకి సంబంధించిన వ్యాధిగా అనుమానించవచ్చు అన్నారు. ఈ వ్యాధి పెరిగితె క్రానిక్ కిడ్నీ డిసీజ్ గా మారి రోగి వారానికి రెండు మూడు దఫాలు డయాలసిస్ చేయించుకోవలసి వస్తుందన్నారు. అయితే సరైన వైద్యం ద్వారా డయాలసిస్ ప్రక్రియను కొన్ని ఏళ్లు పొడిగించవచ్చు అన్నారు. సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్. సి. హెచ్ నాయుడు మాట్లాడుతూ అధికంగా మాంసాహారం, మద్యపానం తీసుకోవడం, జంక్ ఫుడ్స్ తినడం వలన కిడ్నీపై ఒత్తిడి పెరిగి ఈ వ్యాధి రావడానికి అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జె. రామచంద్ర, మెడికల్ సూపర్‌ంటెండెంట్ వేదుళ్ళ బాలకృష్ణ, మార్కెటింగ్ డిజిఎం వేణుగోపాల్ పాల్గొన్నారు

కాలిఫోర్నియా ఆల్ మండ్స్‌తో ఎన్నో ప్రయోజనాలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : కాలిఫోర్నియా బాదం యొక్క లాభాలు ప్రముఖ న్యూట్రిసినిస్ట్ లు రితిక సమదార్, షీలా కృష్ణస్వామి వివరించారు. కాలిఫోర్నియా బాదం సహజంగా ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు ఫైబర్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుందని, ఇవి సాంప్రదాయ వంటకాలకు ఆరోగ్యకరమైన జోడింపుగా ఉంటాయన్నారు. బాదం పప్పును తండైలో కలిపినా, స్వీట్ల మీద చల్లినా, లేదా కాల్చిన స్నాక్‌గా తిన్నా, రుచి ఆకృతి రెండింటినీ పెంచుతాయన్నారు. సమతుల్య ఆహారంలో చేర్చినప్పుడు, అవి బరువు నిర్వహణ కు మద్దతుఇస్తాయని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయన్నారు.